ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
గురువారం | 29 | మే | 2025 | పేజీలు: 7

## నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడమే రాజీవ్ యువ వికాసం పథకం లక్ష్యం


రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

3

# ఆదిలాబాద్ మున్సిపాలిటీలో సమ్మర్ యాక్షన్ ప్లాన్

# పనుల టెండర్లలో గోల్‌మాల్

- అన్ని పనులు ఒకే గుత్తి దారుకు
- వర్షాకాలం ముంగిట ఈ టెండర్ల పట్ల అనుమానాలు
- అత్యవసర నిధులు అద్దె వాహనానికి కేటాయింపు
- పెద్ద మొత్తంలో చేతులు మారినట్లు ఆరోపణలు




**ఆదిలాబాద్ బ్యూరో మే 28, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ మున్సిపాలిటీలో టెండర్ల గోల్మాల్ కథ రగులు తోంది. నీటి ఎద్దడి నివారణకు వేసవి కాలంలో చేపట్ట బోయే పనులకు అధికారులు టెండర్లు నిర్వహించారు. టెండర్లన్నీ ఒకే గుత్తేదారుకు లభించడం వల్ల పలు అనుమానాలు వ్యక్తం అ వుతున్నాయి. అంతేకాకుండా ఈ వేసవి కాలంలో చేపట్టే ప నులకు వేసవి కాలం మొదట్లో టెండర్లు వేయాల్సి ఉండగా వ ర్షాకాలం సమీపంలో వేస వి కా లం చివరలో టెండర్లు వేయ డం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వేసవి కాలంలో చేపట్టే ఈ పనులకు వేసవి సమ్మర్ యాక్షన్ ప్లాన్ పేరిట వేసవి చివరిలో టెండ ర్లు వేయడం పట్ల పలు అను మానాలు వ్యక్తం అవుతున్నా యి. ఈ సమ్మర్ యాక్షన్ ప్లాన్ కు టెండర్లను గత మార్చి నెల లో నిర్వహించాల్సి ఉండగా మే చివరి వారంలో నిర్వహిం చారు. టెండర్లు అన్ని ఒకే గు త్తేదారు కు దక్కడం అనేక అ నుమానాలకు తావు ఇస్తోంది. పర్సెంటేజీలో ఒప్పందం కుదు ర్చుకొని ఒకే గుత్తి దారకు కట్ట బెట్టారనే ఆరోపణలు వెల్లు వె త్తుతున్నాయి. దాదాపు రూ 95 లక్షల విలువగల పనులకు ఈ టెండర్లు నిర్వహించారు. బోర్ వెల్, హ్యాండ్ బోర్వెల్ మెటీరియల్ కోసం దాదాపు రూ 13.50 లక్షలు కేటాయిం చారు. పవర్ బోర్ పాయింట్ కోసం 16.88 లక్షలు, లీకేజీల కు 7.43 లక్ష లు, వాటర్ ట్యాం క్ మరమ్మతులకు రూ 25 లక్ష లు, 20 డ్రిల్లింగ్ బోర్వెల్ లకు 20 లక్షలు చొప్పున ఈ టెండ ర్లు నిర్వహించారు. ఈ టెండర్ల కు ప్రముఖ గుత్తేదారులు ఇద్ద రు పాల్గొనగా కేవలం ఒకరికే మాత్రమే అన్నీ దక్కాయి. ఇం దులో

..మిగతా 2లో



## వన మహోత్సవం కార్యక్రమం శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

6

## రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు జూన్ 2న మంజూరీ పత్రాలు

మొదటగా రూ. 50 వేలు, రూ. లక్ష లోపు కేటగిరీల వారికి

లబ్ధిదారులు యూనిట్లు స్థాపిం చి ఆర్థిక పురోగతి సాధించేలా పర్యవేక్షణ

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



2

## ఆదిలాబాద్ మున్సిపాలిటీలో సమ్మర్ యాక్షన్ ప్లాన్
# పనుల టెండర్లలో గోల్‌మాల్

మొదటి పేజీ తరువాయి...

పెద్ద ఎత్తున చేతులు మారినట్లు ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. ఈ పనుల కోసం లెస్ కు టెండర్ వేసిన గుత్తే దారకు కాకుండా ఎక్సెస్ కు టెండర్ వేసినా గుత్తేదారకు పనులు అప్పగించినట్లు తెలు స్తోంది. అంతేకాకుండా వేసవి పనులకు టెండర్లు నిర్వహించి న అధికారులు అత్యవసర నిధులు అద్దె వాహనానికి కేటాయించారు. ఇది ఆశ్చర్యా న్ని కలిగిస్తుంది. దీంతో బల్ది యా అధికారుల తీరుపై విమ ర్శలు వెల్లువెత్తు తున్నాయి. ఆదిలాబాద్ మున్సిపల్ పరి ధిలో తాగునీటి సరఫరాకు సం బంధించి చేపట్టిన టెండర్ల ప్ర క్రియ అనేక విమర్శలకు, ఆరో పణ లకు తావిస్తోంది. ఉన్నతా ధి కారుల పర్యవేక్షణ లోపం, ప్రత్యేకాధికారి పట్టించుకోక పో వడంతో బల్దియా అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తు న్నారనే ఆరోపణలు వ్యక్త మ వుతున్నాయి. వర్షాకాలం ముంగిట వేసవి పనులకు టెం డర్లు నిర్వహించడం ఇందుకు మరింత బలాన్ని చేకూరుస్తోం ది. ఇటీవలే దాదాపు రూ. 40 లక్షల పనుల కు టెండర్లను ఖ రారు చేశారు. వాటికి సంబం ధించిన సామాగ్రి ఇప్పటికీ పూ ర్తిస్థాయి లో సరఫరా కాలేదు. తాజాగా మరో రూ. 60 లక్షల తో కూడిన సామగ్రి, నీటి సరఫ రాకు టెండర్లు పిలువడం వెను క ఆంతర్య మేమిటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. సమ్మర్ యా క్షన్ ప్లాన్ పేరిట ఈ నిధులు పె ద్ద ఎత్తున స్వాహా చేయడం కో సమే టెండర్లు వేశారు అనే అనుమానాలు, ఆరోపణలు వ్యక్త మవుతున్నాయి. అత్యవ సరమైన తాగునీటి సమస్య కోసం వెచ్చించాల్సిన ఈ నిధు లను ఓ అధికారి వాహనం అద్దె చెల్లించేందుకు కేటాయింపులు చేయడం మరిన్ని



విమర్శలకు తావిస్తోంది.

### వర్షాకాలం ముంగిట టెండర్లు

జిల్లాలో మూడు, నాలుగు రో జులుగా విస్తారంగా వర్షాలు కు రస్తున్నాయి. నైరుతి రుతుప వనాలు కూడా ఈసారి ముం దుగానే పలకరిస్తున్నాయని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం లాండ సాంగ్వి పంపు హౌస్ నుంచి నిత్యం 12 ఎం ఎ ల్డీల నీటి సరఫరా జరు గుతుం దని, పట్టణంలో నీటి సమస్య ఎక్కడా లేదని బల్దియా అధికా రులే చెబుతున్నారు. ఈ పరి స్థితుల్లో సమ్మర్ సీజన్ కోసం కేటాయించిన అత్యవసర (15వ ఆర్థిక సంఘం) నిధుల కు సంబంధించి రూ.90.50 లక్షల టెండర్లు ఇంత ఆలస్యం గా నిర్వహించడమేంటనే ప్రశ్న తలెత్తుతుంది. ఇందులో రూ. 13.50 లక్షలతో చేతి పంపుల సామగ్రి సరఫరా, రూ.25 లక్ష లతో బోర్వెల్స్ డ్రిల్లింగ్, పంపు సెట్ మోటార్లకు, మరో రూ.20 లక్షలతో ఆయా కాలనీలకు నీ టి సరఫరా నిమిత్తం టెండర్లు ఆహ్వానించిన అధికారులు వీ టిని ఇటీవలే శనివారం తెరి చారు. ఇందులో రూ.40.50 ల క్షల సామగ్రి సరఫరాకు సం బంధించిన టెండర్ ఖరారు చేస్తూ ఓ గుత్తేదారుకు కేటా యించారు. మరో రూ.20 లక్ష ల బోర్వెల్స్, మోటార్ల సరఫరా కు సంబంధించి టెండర్ను రీకా ల్ చేస్తున్నట్లుగా వెల్లడించారు. వేసవి ముగింపు దశకు చేర డం, ఎక్కడా నీటి సమస్య అం తగా లేకపోయినా టెండర్ల కే టాయింపుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### అధికారి వాహన అద్దెకు అ త్యవసర నిధులు

పట్టణంలో నీటి సమస్య తలె త్తకుండా చర్యలు చేపట్టేందు కు 15వ ఆర్థిక సంఘం నిధులు వెచ్చించాల్సి ఉంటుంది. అయి తే బల్దియా అధికారులు అం దుకు భిన్నంగా ఓ అధికారి వా హన అద్దె చెల్లించేందుకు నిధు లు కేటాయింపుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పట్టణం లో నీటి సర ఫరా, వీధి దీపాల నిర్వహణ, ఇతర అభివృద్ధి ప నులు పర్యవేక్షించేందుకు గాను వాహనాన్ని అద్దె కు వినియోగి స్తూ దానికి ఈ నిధులు చెల్లించే లా టెండర్లలో పొందుపరిచా రు. నెలకు రూ.33వేల చొప్పు న ఏడు నెలలకు గాను రూ. 2. 31 లక్షలు వెచ్చించనున్న ట్లు గా అందులో పేర్కొన్నారు. సా ధారణంగా అధికారుల వాహ నాల అద్దె జనరల్ ఫండ్, ఇత ర నిధుల నుంచి వినియో గిం చాల్సి ఉంటుంది. అయితే మున్సిపల్ అధికారులు మా త్రం అత్యవ సరానికి ఉపయో గించే నిధుల నుంచి కేటా యిం చడం కూడా అనుమానాలకు తావిస్తోంది.

### ప్రారంభం కాని పనులు


పట్టణంలో నీటి ఎద్దడి నివార ణ కోసం సమ్మ రియాక్షన్ ప్లాన్ టెండర్లు నిర్వహించిన అధికా రులు ఇంతవరకు పనులు ప్రా రంభించలేకపోయారు. వర్షా కాలం ప్రారంభంలో ఈ టెండ ర్లు వేయడం, వర్షాకాలం ప్రారం భం కావడం వల్ల పనులు ఎక్క డ సాగుతాయి అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. వర్షాకా లం ముందర వేసిన వేసవికా లం పనుల టెండర్లను వెంటనే రద్దు చేయాలని ప్రజలు, పట్ట ణవాసులు కోరుతున్నారు.



## విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

**సిరికొండ మే 28, (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలంలో కొండా పూర్ గ్రామపంచాయతీ పరిధి లో ఓ వ్యవసాయ క్షేత్రంలో బు ధవారం విద్యుత్ శాఖ్ తో ఓ ఆవు మృతి చెందింది. ఉద యం మేతకు వెళ్లిన ఆవు గ్రా మ సమీపంలో ఉన్న ఓ వ్యవ సాయ క్షేత్రంలో తెగి పడిన వి ద్యుత్ తీగలు కు తగిలి ఆవు అక్కడి కక్కడే మృతి చెందిం ది. విద్యుత్ అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్ల విద్యుత్ తీగలు అస్థ వ్యస్థంగా ఉన్నాయని, త రుచూ తెగి పడుతున్న వి ద్యు త్ తీగలు సరిచేయాలని ఎన్ని సార్లు పిర్యాదు చేసిన పట్టించు కోలేదని, తద్వారా తన విలువై న ఆవు విద్యుత్ ఘాతం తో మృతి చెందినట్లు రైతు బొబ్బి లి ఎర్రన్న ఆవేదన వ్యక్తం చేశా డు. కూలి నాలి చేసు కుంటూ ఆవును సాకుతున్న తరుణం లో విద్యుత్ షాక్ తగిలి బుధ వారం ఆవు మృతి చెందిందని రోదిస్తూ వాపోయాడు. ఆవు విలువ దాదాపు రూ 80 వేలు ఉంటుందని, తక్షణమే ఆ పేద రైతు కూలీ కుటుంబంను ఆదు కోవాలని స్థానికులు కోరారు.

# రాజీవ్ యువ వికాసం లబ్దిదారులకు జూన్ 2న మంజూరీ పత్రాలు






**మొదటగా రూ. 50 వేలు, రూ. లక్ష లోపు కేటగిరీల వారికి**

**లబ్ధిదారులు యూనిట్లు స్థాపిం చి ఆర్థిక పురోగతి సాధించేలా పర్యవేక్షణ**

**కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**ఆదిలాబాద్ బ్యూరో మే 28, (ప్రజా జ్యోతి)** యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద ఎంపికైన లబ్దిదారులకు రాష్ట్ర అవతరణ దినోత్సవమైన జూ న్ 2న మంజూరీ పత్రాలు (ప్రొసీడింగ్స్) అందజేయడం జరుగుతుందని ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావుల తో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లతో బు ధవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాజీవ్ యు వ వికాసం పథకంపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కేటగిరీ లను కలుపుకుని రాజీవ్ యు వ వికాసం పథకానికి 1623 764 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శ కాలకు అనుగుణంగా ఎంపిక చేసిన లబ్దిదారులకు జూన్ 02 వ తేదీ నుండి మంజూరీ పత్రా లు అందజేసేలా చర్యలు తీసు కోవాలని కలెక్టర్లకు సూచించా రు. జూన్ మాసంలో రూ. 50 వేలు, రూ. లక్ష లోపు సబ్సిడీ రుణ కేటగిరీలలోని సుమారు 85 వేల మంది లబ్దిదారులకు మొదటగా మంజూరీ చేయడం జరుగుతుందని అన్నారు.అన్ని జిల్లాలలో అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా మంజూరీ ప్రత్రా ల పంపిణీకి ఏర్పాట్లు చేయాల ని కలెక్టర్లకు సూచించారు. మంజూరీలు తెలుపబడిన లబ్దిదారులకు జూన్ 10 నుం డి 15వ తేదీ వరకు యూనిట్ల స్థాపన, నిర్వహణ, మార్కెటిం గ్, తదితర అంశాలపై శిక్షణ ఉంటుందని తెలిపారు. జూన్ 16 నుండి 20 వ తేదీ వరకు సబ్సిడీ మొత్తాలను విడుదల చేస్తారని, 21 నుండి 30 వ తేదీ వరకు యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ షెడ్యూల్ ను అనుసరిస్తూ జులై మాసంలో లక్ష నుండి రెండు లక్షల రూ పాయల లోపు కేటగిరీకి చెం దిన సుమారు లక్ష మంది లబ్ది దారులకు, ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో రెండు లక్షల నుండి 4 లక్షల కేటగిరీకి చెందిన మరో మూడు లక్షల పై చిలుకు మంది లబ్దిదారులకు మంజూరీలు తెలుపడం జరు గుతుందని వివరించారు. ఐదు విడతలలో ఐదు లక్షల మంది లబ్దిదారులకు రాజీవ్ యువ వికాసం పథకం కింద ప్రభు త్వం సబ్సిడీ రూపంలో 6260 కోట్ల రూపాయలను, బ్యాంకు లింకేజీ కింద 1667 కోట్ల రూ పాయలను కలుపుకుని సు మారు 8 వేల కోట్ల రూపాయ లను వెచ్చిస్తోందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి లబ్ధిదారుడు తప్పనిసరిగా యూనిట్లను స్థాపించుకుని ఆర్థిక పురోగతి సాధించేలా పక్కా ప్రణాళికతో వ్యవహ రించాలని సూచించారు. స్థానిక పరిస్థితులు, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా లబ్ధిదారులు యూనిట్లు ఏర్పా టు చేసుకునేలా ప్రోత్సహించా లని హితవు పలికారు. మం జూరు చేసిన యూనిట్ల స్థాపన అనంతరం వాటి పనితీరు, నిర్వాహణ తీరుతెన్నులను పర్యవేక్షించేందుకు జిల్లాలో మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. మే 29, 30 తేదీలలో జరిగే ఇంచార్జి మంత్రుల సమావేశాలలో రాజీ వ్ యువ వికాసం పై చర్చించి తుది జాబితా ఆమోదం చే యాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్ డి ఓ వినోద్ కుమార్, సీఈఓ జితేం దర్, మనోహర్, హౌసింగ్ పీడీ , తదితరులు పాల్గొన్నా రు.

# ఆదివాసీల శాశ్వత అభివృద్ధికి పిఎం-జన్ మాన్ & ధర్తి అభాపై జిల్లా కలెక్టర్ సమీక్ష

## జూన్ 15 నుండి 30 వరకు సత్రేషన్ ఆధారిత ప్రచారం ప్రారంభం



**ఆదిలాబాద్ బ్యూరో, మే 28, (ప్రజా జ్యోతి)** జిల్లాలోని ఆదివాసీ సముదాయాల సమగ్రాభివృద్ధి లక్ష్యం గా జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం పిఎం –జన్ మాన్ (ప్రధాన్ మంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహా అభి యాన్), ధర్తి అభా పథకాలపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించా రు. ఈ సమావేశంలో కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ జూన్ 15 నుండి 30 వరకు జిల్లాలో అన్ని ఆదివాసీ కుటుంబాలు ఈ పథకాల ద్వారా కవర్ కా వాలి అనే లక్ష్యంతో సత్రేషన్ డ్రైవ్ ప్రారంభించాల్సిన అవస రాన్ని వివరించారు. ఐఈసి ప్రచారంపై ప్రత్యేక దృష్టితో స మావేశంలో కలెక్టర్ ప్రతి శాఖ ఐ ఈసి(సమాచారం, విద్యా, కమ్యూనికేషన్) ప్రచారాన్ని బలోపేతం చేయాలని ఆదే శించారు. గోడ చిత్రలేఖనం, పోస్టర్లు, పాటలు, డ్రామాలు, స్కూల్ కార్యక్రమాలు, గ్రామ సభల ద్వారా ప్రజల్లోకి పథకా లపై అవగాహన తీసుకెళ్లాలని సూచించారు.

**పిఎం –జన్ మాన్ %డ% ధర్తి అభా పథకాల ప్రయోజనాలు**

పిఎం –జన్ మాన్ పథకం ద్వారా పీవీటీజీ (ప్రత్యేకంగా బాధిత ఆదివాసీ గిరిజన గో త్రాలు) అభివృద్ధికి ఆరోగ్యం, విద్య, నైపుణ్య అభివృద్ధి, ని వాస సదుపాయం, రవాణా, తాగునీటి వంటి మౌలిక వస తులపై దృష్టి సారించబడు తుంది. ధర్తి అభా పథకం ద్వారా ఆదివాసీలకు భూమి హక్కులు, పట్టాల ప్రక్రియ, భూమి రికార్డు నవీకరణ వంటి అంశాల్లో మద్దతు కల్పించి, వా రి భద్రత మరియు అభివృద్ధికి మార్గం సుగమం చేస్తుంది. శా ఖల బాధ్యతలు %డ% సమన్వ యం, ప్రతి శాఖ జూన్ 10వ తేదీ లోపు తమ పరిధిలో అర్హు లైన ఆదివాసీ కుటుంబాలను గుర్తించి అవసరమైన సేవలు ఇవ్వడానికి సమగ్ర కార్యాచ రణ సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

**ప్రధాన కార్యకలాపాలు:**

కుల, ఆదాయ, భూమి సర్టిఫి కెట్ల జారీ, గృహనిర్మాణం, సోక్‌పిట్స్ నిర్మాణం,ఆరోగ్య చెకప్లు, సంక్షేమ పథకాల్లో న మోదు,స్కూల్లు, అంగన్‌వాడీ లలో అవగాహన కార్యక్రమా లు, యువతకు నైపుణ్యాభి వృద్ధి కార్యక్రమాలు,పీవీటీజీ గ్రామాల డిజిటైజేషన్, మ్యా పింగ్, గ్రామ స్థాయిలో పాల్గొ నేవారు ఈ ప్రచారాన్ని సమర్ధ వంతంగా అమలు చేయడానికి గ్రామ సభలు, స్వయం సహా యక సంఘాలు, పంచాయతీ సభ్యులు, విద్యార్థులు తదిత రుల భాగస్వామ్యం అని వా ర్యం. జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. ప్రతి ఆది వా సీ కుటుంబానికి పథకాల ప్ర యోజనాలు పూర్తిస్థాయిలో అందాలని, ఈ ప్రచారాన్ని మి షన్ మోడ్‌లో నిర్వహించాలి," అని కలెక్టర్ తెలిపారు. పి ఎం –జన్ మాన్, ధర్తి అభా పథకా ల ద్వారా సమగ్ర గిరిజనులు న్యాయం సాధించడమే లక్ష్య మని అన్నారు.



# నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడమే రాజీవ్ యువ వికాసం పథకం లక్ష్యం:

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే28 ,( ప్రజాజ్యోతి ).** రాజీవ్ యువ వికాసం పథకం ద్వార నిరుద్యోగ యువతకు పుష్కలమైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం సాయంత్రం హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్, సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ శ్రీధర్ లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, జూన్ 2 వ తేదీ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తామని అన్నారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలోని నిరుద్యోగులందరూ స్వశక్తితో ఎదుగుతారని తెలిపారు. ఈ పథకం ద్వారా బడుగు బలహీన వర్గాల వారికి ఎంతగానో లాభం చేకూరుతుందని అన్నారు. సుదీర్ఘ కసరత్తు తర్వాత ఈ పథకాన్ని రూపొందించినట్లు తెలిపారు. మొక్కుబడిగా పథకాన్ని అమలు చేయడమే కాకుండా, రానున్న రోజుల్లో లబ్ధిదారుల ఎదుగుదలను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తారని అన్నారు. దాదాపు 5 లక్షల మంది యువతకు లబ్ది చేకూరేలా 8 వేల కోట్ల రూపాయలను ఈ పథకానికి వెచ్చించనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఈ పథకం ద్వారా లబ్ది పొంది వ్యాపారాలు చేస్తున్న వారికి ఇబ్బందులు కలిగితే అధికారులు చొరవ తీసుకొని వారి ఇబ్బందులను తొలగించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసేందుకు తగు చర్యలు చేపట్టాలని అన్నారు. లబ్ధిదారుల గుర్తింపుకు సంబంధించిన వివరాలను ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, జెడ్పి సీఈవో గోవింద్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, మైనార్టీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, ఎల్డిఎం రామ్ గోపాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో వర్షాల దృష్ట్యా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

**నకిలీ విత్తనాలు, నకిలీ లూజ్ విత్తనాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**బక్రీద్ సందర్భంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి**

**అక్రమ రిజిస్ట్రేషన్లు,అధిక వడ్డీ వ్యాపారులు, అమాయకులను మోసం చేసే వారిపై కఠిన చర్య లు తప్పవు**

**జిల్లాలో గంజాయి,గుడుంబా, గంబ్లింగ్ లాంటి అసాంఘిక కా ర్యకలాపాలు జరగకుండా చూ డాలి**

**జిల్లాలో బ్లూ కోర్టు, డయల్ 100 సిబ్బంది ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ పోలీసులు మీకో సం కార్యక్రమాలు నిర్వహించా లి**

**విలేజ్ పోలీస్ ఆఫీసర్ అవస రాన్ని ప్రజలకు తెలియజేసే ౘై తన్యపరచాలి**

**ప్రతిభ కనపరిచిన సిబ్బందికి ప్రశంసా పత్రం అందజేసి అభి నందన**

**ఉట్నూర్ సబ్ డివిజన్ పోలీసు అధికారులతో నెల వారి నేర స మీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ**



**ఆదిలాబాద్ బ్యూరో మే 28, (ప్రజా జ్యోతి)** జిల్లాలో గత నెలలో జరిగిన నేరాలపై, గతంలో జరిగిన కేసు ల వివరాలు వాటి పురోగతిని తెలుసుకునేందుకు జిల్లా పోలీ సు హెడ్ క్వార్టర్స్ లో గల స మావేశ మందిరంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎ స్ అధ్యక్షతన ఉట్నూర్ సబ్ డివిజనల్ అధికారులతో నెల వారి నేర సమీక్ష సమావేశా నిర్వహించారు. ఈ సందర్భం గా ఉట్నూర్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రానున్న ది వర్షాకాలం ఆదిలాబాద్ జి ల్లాలో భారీ వర్షాలు పడే అవ కాశం ఉన్నందున ప్రతి ఒక్క సి బ్బంది అప్రమత్తమై పోలీస్ స్టేషన్ లో ఉండాలని సూచిం చారు. వాహనాలలో అత్యవస ర సామాగ్రిని కలిగి ఉండాలని, వాగులు వంకలు బ్రిడ్జిలను దా టి ప్రవహిస్తున్నప్పుడు జాగ్రత్త లు పాటించాలని సూచించా రు. అదేవిధంగా రైతులు మోస పోకుండా నకిలీ విత్తనాలను చలామణిలో లేకుండా కఠిన మైన చర్యలను తీసుకోవాలని తెలిపారు. రైతులు నాణ్యమైన విత్తనాలను గుర్తింపు పొందిన దుకాణ యజమానుల వద్ద పొందాలని, ప్యాకెట్లపై సరైన లేబుల్, విత్తనం యొక్క త యారీ తేదీ, ఎక్స్పైరీ తేదీ పూ ర్తి వివరాలను కలిగి ఉండి దు కాణ యజమాని వద్ద బిల్లు గ్ర హించాలని సూచించారు. రానున్న బక్రీద్ పండుగ సంద ర్భంగా జిల్లా వ్యాప్తంగా అక్రమ పశువుల రవాణా జరగకుండా చూడాలని, ఏర్పాటు చేసిన చె క్ పోస్ట్ లను ఆకస్మికంగా తని ఖీ చేస్తూ ఉండాలని తెలిపారు. డయల్ 100, బ్లూ కోర్ట్ సిబ్బం ది గ్రామ గ్రామాన్ని సందర్శిస్తూ పోలీసులు మీకోసం కార్యక్ర మాలను నిర్వహిస్తూ విలేజ్ పోలీస్ ఆఫీసర్ యొక్క ఆవ శ్యకత పై వివరణ ఇవ్వాలని, ఎలాంటి సమాచారమైనా డ యల్ 100 లేదా విపిఓ కు సం ప్రదించాలని తెలిపారు. ప్రతి గ్రామంలో విలేజ్ పోలీస్ ఆఫీ సర్ యొక్క నంబరు, సంబంధి త ఎస్సై సీఐ నెంబర్లను గోడల పై చిత్రీకరిస్తున్నట్లు తెలిపారు. దాబాలలో ఎలాంటి అసాంఘి క కార్యకలాపాలు జరగకుండా, ప్రతి ధాబాలు సీసీటీవీ కెమెరా లు ఏర్పాటు చేసే విధంగా ప్రో త్సహించాలన్నారు. రానున్న లోక్ అదాలత్ ను ప్రజలు స ద్వినియోగం చేసుకునేలా అవ గాహన కల్పించాలన్నారు. ము ఖ్యంగా మండలాల పరిధిలో గంజాయి సాగు వాడకం, వర్త కం లాంటివి జరగకుండా పటి ష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. మండలాల పరి ధిలో అసాంఘిక కార్యక లాపా లు, గ్యాంబ్లింగ్, గుడుంబా లాంటివి జరగకుండా గస్తీ నిర్వ హించాలని సూచించారు. సి బ్బందికి ప్రత్యేక శిక్షణ తరగతు లను ఏర్పాటు చేసి రికార్డు మైంటెనెన్స్, స్టేషన్ రైటర్స్, క్రై మ్ రైటర్స్ లలో మరింత నైపు ణ్యం పెంపొందించే విధంగా ఏ ర్పాటు చేస్తామన్నారు. అమా యక ప్రజలను మోసం చేసి రిజిస్ట్రేషన్లు చేసుకునే వారిపై, అధిక వడ్డీలు వసూలు చేసి ప్రజల రక్తాన్ని పిండే వడ్డీ వ్యా పారస్తులపై, డాక్యుమెంట్లను ఫోర్జరీ చేసి మోసం చేసి స్థలా లను కబ్జా చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపా రు. నేర సమీక్ష సమావేశంలో గత నెలలో జరిగిన మోసాలు నేరాలపై సిబ్బందిని అడిగి తె లుసుకుని కేసుల నమోదు, ద ర్యాప్తు, పరిశోధనపై సూచన లు చేశారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న కేసుల దర్యాప్తులను పూర్తి చేసి కోర్టు లో చార్జి సీటు దాఖలు చేయాలని సూచించా రు. వర్టికల్స్ ల పనితీరు ఎప్ప టికప్పుడు పరిశీలిస్తూ నవీకరి స్తూ ఉండాలని సూచించారు. కోర్టు డ్యూటీ అధికారి తో వా రాంతంలో సమీక్ష సమావేశం నిర్వహించి కోర్టుల్లో జరిగే ప్రతి అంశాన్ని తెలుసుకొని బాధితు లకు న్యాయం చేసే విధంగా కృ షి చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న నాన్బెలబుల్ వారెం ట్ లను త్వరగా పూర్తి చేయా లని సూచించారు. ఈ కార్యక్ర మంలో అదనపు ఎస్పి బి సు రేందర్ రావు, ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, డీఎస్పీ లు పోతారం శ్రీనివాస్, సిహెచ్ నాగేందర్, సిఐలు రహీం పా షా, జి మొగిలి,బి రాజు, పందే రావు, గుణవంత్ రావు, రిజ ర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, ఎన్ చంద్రశేఖర్, ఓటు ను సబ్ డివిజన్ ఎస్ఐలు, ఐటి కోర్, డి సి ఆర్ బి, క మ్యూనికేషన్, పిసిఆర్, సి బ్బంది తదితరులు పాల్గొన్నా రు.

# రైతుల భూముల జోలికొస్తే ఖబడ్దార్

## అటవీ అధికారులపై అట్రాసిటీ కేసు పెట్టాలి

## అటవీ అధికారులకు బిజెపి రాష్ట్ర నేత కొయ్యల ఏమాజి వార్నింగ్

**బెల్లంపల్లి, మే 28(ప్రజాజ్యోతి)** పేద రైతుల భూముల పై కన్నేసి వారిపై అక్రమ కేసులు నమోదు చేసి వేధిస్తే, వారి భూముల జోలికొస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి అటవీశాఖ అధికారులను హెచ్చరించారు. వేమనపల్లి మండలంలోని చామనపల్లి గ్రామానికి చెందిన దళిత రైతులపై అటవీశాఖ అధికారులు అక్రమ కేసులు నమోదు చేసి జైలుకు పంపిన అధికారులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన బిజెపి నాయకులతో కలిసి చామనపల్లి గ్రామంలో పర్యటించి రైతుల భూములను పరిశీలించారు. అనంతరం రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత యాభై సంవత్సరాల నుండి రైతులు చామనపల్లి శివారులోనీ సర్వే నెంబర్ 65, 67 లో సాగు చేస్తున్నారని అన్నారు. ఆ భూముల్లో విద్యుత్ మోటార్లు, స్తంభాలు, బోర్లు వేసుకొని వ్యవసాయం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం పట్టా పాసు పుస్తకాలు ఇచ్చిందని, లోన్లు, రుణమాఫీ చేసిందని అన్నారు. 1997లోనే ఫైనల్ పట్టా ఇచ్చిందని తెలిపారు. గత సంవత్సరం నుండి అటవీశాఖ అధికారులు ఈ భూములు అటవీ శాఖ కు చెందినవని రైతులపై దాడులు చేస్తూ, అక్రమంగా కేసులు నమోదు చేసి రైతులను జైలుకు పంపించారని తెలిపారు.



అటవీశాఖ అధికారుల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల క్రితం రైతులు జిల్లా కలెక్టర్ ను కలిసి వారి బాధలు చెప్తే వెంటనే స్పందించి జైపూర్ ఏసీపికి, నీల్వాయి ఎస్ఐకి పోన్ చేసి అటవీశాఖ అధికారుల పై కేసు నమోదు చేసి జైలుకు పంపాలని ఆదేశించారని తెలిపారు. కానీ ఇప్పటికీ పోలీసులు అటవీశాఖ అధికారులపై కేసు నమోదు చేయలేదని అన్నారు. పోలీసులు అటవీశాఖ అధికారులను కాపాడే ప్రయత్నాలు చేస్తున్నట్లు అనుమానం వస్తోందన్నారు. రాష్ట మంత్రి సీతక్క ఇటీవల జిల్లాలో పర్యటించిన సందర్భంగా రైతుల జోలికి పోవద్దని అటవీశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసినా ఖాతరు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కేశవ రెడ్డి, రైతులు బానయ్యా, లింగయ్య, పర్వతాలు, లక్ష్మణ్, విజయ్, బాధిత రైతులు పాల్గొన్నారు.



## రోడ్డు నిర్మించాలని బీఆర్ఎస్ ధర్నా

**బెల్లంపల్లి,మే 28 (ప్రజాజ్యోతి)** కాసిపేట మండలంలోని కొండాపూర్ యాపలో గల ప్రధాన రహదారి గుంతలమయంగా మారిందని, నూతన రోడ్డు నిర్మించాలని కోరుతూ ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి, మాజీ జడ్పిటిసి పల్లె చంద్రయ్యలు నాయకత్వం వహించారు.

## రేషన్ దారులకు ఒకేసారి మూడు నెలల బియ్యం పంపిణీ



**జైనూర్, మే 28 (ప్రజా జ్యోతి)** రేషన్ కార్డుదారులకు వర్షాకాలం దృష్ట్యా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ కార్డుదారులకు ఒకేసారి మూడు నెలల ఉచిత బియ్యం పంపిణీ చేయనున్నట్లు జైనూర్ తాసిల్దార్ ఆడ బిర్షవ్ తెలిపారు. ప్రభుత్వం జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ కార్డు దారులకు రేషన్ కార్డు ఉచిత బియ్యం జూన్ నెలలో నెల చివరికల్లా మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రేషన్ కార్డ్ దారులు మూడు నెలల రేషన్ బియ్యం తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ బీర్షావ్ కోరారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.



## వాంకిడి తహసీల్దార్‌గా డి కవిత

**వాంకిడి, మే 28 ( ప్రజా జ్యోతి )** వాంకిడి మండలం లోని తహసీల్దార్‌గా డి కవిత బుధవారం రోజున బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన మహమ్మద్ రియాజ్ అలీ ఆసిఫాబాద్ మండలనికి బదిలీపై వెళ్లడంతో దహెగాం మండలం నుంచి బదిలీపై వచ్చిన డి కవిత బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమం నాయబ్ తహసీల్దార్ డి శ్రవణ్ కుమార్ ఆర్ ఐ అబ్దుల్ మజీద్ తహసీల్దార్ కార్యాకర్తలు సిబ్బంది తదితరులు ఉన్నారు



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే

**బెల్లంపల్లి, మే 28(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి నియోజకవర్గంనేన్నెల్ మండల కేంద్రంలో గొల్లపల్లి, మైలారం గ్రామపంచాయతీలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బెల్లంపల్లి మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య బుధవారం పరిశీలించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు నష్టపోయి ఇబ్బందులకు గురవడం జరుగుతుంది. ప్రభుత్వం వెంటనే వరి ధాన్యం కొనుగోలు చేసి రైతుల్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుర్గం చిన్నయ్యతో పాటు మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.




## ఆసిఫాబాద్ తహసీల్దార్‌గా రియాజ్ అలీ

**కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా మే 28( ప్రజా జ్యోతి)** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా మండల కేంద్రంలో విధులు నిర్వహించిన ఆసిఫాబాద్ తహసీల్దార్ డి రోహిత్ బదిలీ పై మంచిర్యాలకు వెలగ వారి స్థానంలో వాంకిడి తహసీల్దార్ రియాజ్ అలీ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన వంతు సహకరిస్తానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## వివాహా వేడుకల్లో పాల్గొన్న వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

### గుర్నులే నారాయణ్

**వాంకిడి మే 28( ప్రజా జ్యోతి )** కొమురం భీమా ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి రోజున బుదవారం తేదీ 28.05.2025 రోజున కెరమేరి పట్టణ కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్లో వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ కోట్రాంగే కిషన్ విజయలక్ష్మి గార్ల కుమార్తె శిరీష మునజి నూతన వధూ వరుల ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్నులే నారాయణ ఈ యొక్క కార్యక్రమంలో వాంకిడి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మండో కార్ అనిల్, మాజీ సింగిల్ విండో చైర్మన్ మండొకర్ దాదా జి, మండల కాంగ్రెస్ కోశాధికారి సెండే హనుమంతు, యూత్ నాయకులు వద్గురే సంతోష్, సెల్వట్ కార్ పెంటు, రఘు,తదితరులు పాల్గొనడం జరిగింది.



## రోడ్డు మీద గుంతల్లో నరకయాతన

**బెల్లంపల్లి, మే 28(ప్రజాజ్యోతి)** కన్నెపల్లి మండలం నుండి వేమనపల్లికి వెళ్లే రహదారి అంతా గుంతలు పడి ఆ గుంతల్లో వెళ్ళలేక వాహనదారులు నరకయాతన పడుతున్నారు. రోడ్డు అంతా గుంతలు పడి వర్షపు నీటితో గుంతలు అన్ని నిండి లోతు తెలియక గుంతల్లో పడి పోతున్నారు. సంవత్సరాలు గడుస్తున్నా కనీసం మరమ్మతులు కూడా చేసే దిక్కు లేదని బుధవారం ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.



# భూ సర్వేలో సర్వేయర్లది కీలకమైన పాత్ర:

### కలెక్టర్ అభిలాష అభినవ్.

**నిర్మల్ జిల్లా ప్రతినిధి , మే28 ,( ప్రజాజ్యోతి ).** భూ సర్వేల నిర్వహణలో సర్వేయర్లది ముఖ్యమైన పాత్ర అని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. లైసెన్స్ సర్వేయర్లకు బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన చాంబర్లో సర్వే కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారికి కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని అమలు చేస్తుందని అన్నారు. ఈ చట్టాన్ని అనుసరించి భూ సమస్యలను సర్వేయర్లు పరిష్కరించాలి అన్నారు. శిక్షణ కాలంలో అధికారుల నుంచి అన్ని విషయాలను సమగ్రంగా తెలుసుకొని క్షేత్రస్థాయిలో భూ సర్వేలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. కాగా జిల్లాలో 113 మంది లైసెన్స్ సర్వేయర్లకు 50 రోజులపాటు ఉదయం, సాయంత్రం రెండు పూటలా శిక్షణ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి ల్యాండ్ సర్వేయర్ సుదర్శన్, లైసెన్స్ సర్వేయర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసేవ ట్రస్ట్‌ను అభినందించిన కలెక్టర్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే28 ,( ప్రజాజ్యోతి ).** కేజీబీవీ లలో ధర్మసేవ ట్రస్ట్ నిర్వహిస్తున్న ధీర వెల్నెస్ కార్యక్రమం అభినందనీయమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధర్మసేవ ట్రస్ట్ జిల్లాలోని ఆరు కేజీబీవీ లలో నిర్వహించిన ధీర వెల్నెస్ కార్యక్రమాల మీద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధర్మసేవ ట్రస్టు ఎటువంటి లాభాపేక్ష లేకుండా ఫిబ్రవరి 25 నుంచి ఏప్రిల్ 1 వరకు జిల్లాలోని 6 కేజీబీవీ విద్యాసంస్థల్లో విద్యార్థుల నైపుణ్యాలు పెంచేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ వెల్నెస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు యోగ, నీతి కథలు , ఆటలు, ఆర్ట్ అండ్ ఆన్ లైన్ పోర్టల్ ద్వారా బాలికల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయడం జరిగింది అన్నారు. జూన్ 26 రోజున ఇంటర్నేషనల్ డే డ్రగ్ అబ్యూస్ డే సందర్భంగా జిల్లాలోని డిగ్రీ కళాశాలలు, ఇంటర్మీడియట్ కళాశాలలో, అన్ని ఉన్నత పాఠశాలలో ఈ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్ద మొత్తంలో ర్యాలీలు నిర్వహిస్తామని తెలిపారు. ఇప్పటికే నిర్మల్ జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రత్యేక కార్యచరణ రూపొందించి, 'డ్రగ్ ఫ్రీ నిర్మల్' గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలోని కళా జాతర బృందాలు గ్రామాలలో మత్తుపదార్థాల నిర్మూలనపై, మాదకద్రవ్యాల ద్వారా కలిగే అనర్ధాలపై విశేష అవగాహన కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. ధర్మసేవ ట్రస్ట్ ఈ అందించిన పరిజ్ఞానం భవిష్యత్తులో విద్యార్థుల ఎదుగుదలకు ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్ చార్జి విద్యాశాఖ అధికారి ఎం. పరమేశ్వర్, సమన్వయకర్త జి. లింబాద్రి, ధర్మసేవ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ నిశాంత్ రెడ్డి, ధర్మసేవ ధీర ప్రోగ్రాం నిర్మల్ కోఆర్డినేటర్ ఎస్. స్రవంతి, డిసిఓ గీత , ఏసిఎంఓ శివాజీ, కేజీబీవీల ప్రత్యేక అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో మే 28, (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తు న్న నాలుగు పథకాలు అభివృ ద్ధి, సంక్షేమ పథకాల పై క్షేత్రస్థా యిలో ప్రజలకు అవగాహన కల్పించాలని, అర్హులందరికీ ఆయా పథకాలను లబ్ధి చేకూ రేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదన పు కలెక్టర్ శ్యామలాదేవి తో కలసి బుధవారం 4 ఎజెండా అంశాల పై వరిదాన్యం కోనుగో లు, ఇందిరమ్మ ఇళ్లు, భూ భా రతి, వ్యవసాయం, మాన్ సూ న్ పై మండల ప్రత్యేక అధికా రులు, మండల స్థాయి అధికా రులు, అన్ని మండలాల సం బంధిత అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షా సమావే శం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వ్యవసాయ శాఖకు సంబంధించి జిల్లా , మండల టాస్కఫోర్స్ కమిటీలు ఏర్పా టు చేయడం జరిగిందని, వ్యవ సాయ శాఖ, రెవెన్యు శాఖల సమన్వయంతో పనిచేయాల ని, చెక్ పోస్ట్, బస్, రైల్వే స్టేషన్ లో నకిలీ విత్తనాల పై నిఘా ఉంచాలని, అలాగే గ్రామాల్లో కచ్చా రోడ్లు, మహారాష్ట్ర బార్డ ర్, తదితర దారుల్లో నిషేధిత విత్తనాలు తీసుకురావడానికి ప్రయత్నిస్తారని, అందుకు జీపీ లెవెల్లో ఏఈఓ, పంచాయితి సెక్రటరి, గ్రామ పోలీస్ ప్రత్యేక నిఘా ఉంచి పర్యవేక్షించాలని అన్నారు.జొన్న కోనుగోలు, వరి తొందరగా ఈ నెల 31 లోగా పూర్తి చేయాలని, రైతు ముంగి ట్లో శాస్త్రవేత్తలు ప్రోగ్రాం గ్రామా ల్లో చేయాలని అన్నారు. వైద్య శాఖ ద్వారా భారీ వర్షాల కార ణంగా అత్యవసర పరిస్థితుల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా కేంద్రం లో కంట్రోల్ రూమ్ నెం బర్ 7670904306 నెంబర్ కి కాల్ చేయాలన్నారు. ప్రతి పిఎ చ్ సి లలో 24%ఇ%7 విధులు ని ర్వహించాలని, వర్షాకాలం లో వచ్చే సీజనల్ వ్యాధుల పై ప్ర త్యేక దృష్టి సారించాలని, మా రుమూల ప్రాంతం లో గర్భిణీ లకు సంబంధించి అన్ని మౌళిక వసతులు కల్పించాలని,కటాఫ్ గ్రామాలను గుర్తించి ముందు గానే మూడు నెలలకు సరిపడ సరుకులను అందించాలని, అలాగే వాగులు, వంకలు వం తెనలు పై వరదలు పొంగిపొర్లి జనావాసులకు ఇబ్బంది తలె త్తే గ్రామాలను ముందుగా గు ర్తించి వారిని వేరే ప్రదేశాలకు తరలించాలని అన్నారు. ఆర్ డబ్లు ఎస్ ద్వారా అన్ని ట్యాం కులను శు భ్రపరచాలని, బ్లీ చింగ్ పౌడర్ వేయాలని, క్లోరి నేషన్ తప్పకుండా చేయలని ఆదేశించారు.ఎక్కడైనా పైప్ లైన్, ఓపెన్ వెల్, బోరుబావు లు లీకేజీ ఉంటే వెంటనే చర్య లు చేపట్టాలన్నారు. వర్షాల వలన నీరు కలుషితం కాకుం డా తగు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. పంచాయితి శాఖ ద్వారా శానిటేషన్ చేయా లని , ఎక్కడ కూడా నీరు నిల్వ లేకుండా చూడాలని, ఆయిల్ బాల్స్, లార్వా లాంటి తదితర అందుబాటులో ఉంచాలని అన్నారు.ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని పక్కగా అమలు చే యాలని, మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీని వేయాలని, మేస్త్రి చార్జీలు, క్రషర్ స్టోన్, ఇసుక, ఇటుక ధరల నిర్ణయానికి ఈ కమిటీ లు పనిచేయాలన్నారు. ఇంది రమ్మ ఇండ్లకు ఇసుకను ఉచి తంగా ఇస్తున్నామని , ఇందిర మ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రతి ఒక్కరికి ఇది అందుబాటులో ఉండేలా చూడాలని, ఇసుకను ఇతర అవసరాలకు వినియో గిస్తే చర్యలు తీసుకోవాలన్నా రు. సెంట్రింగ్ యూనిట్లకు, ఇ టుక యూనిట్లకు రుణాలు ఇ ప్పించాలని, ఇందిరమ్మ ఇండ్ల సమాచారాన్ని ఎప్పటికప్పుడు యాప్ లో అప్డేట్ చేయాలని, తక్కువ ఖర్చుతో నూతన సాంకేతికతను వినియోగించి ఇందిరమ్మ ఇండ్లు పూర్తిచేయా లని అన్నారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల వివరాలు

**ఇందిరమ్మ ఇళ్లు రిపోర్ట్**

ఎంపీడీఓ లు సమర్పించినవి 8949,మొదటి విడతలో కలెక్టర్ ఆమోదం పొందినవి 2132,రెండవ విడతలో కలెక్టర్ ఆమోదం పొందినవి 4878, మొత్తం కలెక్టర్ ఆమోదం పొం దినవి 7010, ఉత్తర్వులు జన రేట్ చేయబడినవి 7009ఈ గుగుల్ మీట్ లో సంబంధిత అధికారులు, మండల అధి కారులు తదితరులు పాల్గొ న్నారు.




# ఎటువంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేస్తాం

### కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే28 ,( ప్రజాజ్యోతి ).** జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ అతి త్వరలో పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. ఇప్పటికే జిల్లాలో 32 వేల 86 మంది రైతుల నుంచి 1 లక్ష 33 వేల 626 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇది గత సంవత్సరం తో పోలిస్తే 349 మెట్రిక్ టన్నులు అదనమని అన్నారు. జిల్లాలో రైతుల నుంచి ప్రతిరోజు దాదాపుగా 7 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు తెలిపారు. వ్యవసాయ శాఖ నివేదిక ప్రకారం 1.45 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అంచనా వేసినప్పటికీ, ఇప్పటివరకు 1.68 లక్షల మెట్రిక్ టన్నులు నమోదు కావడం గర్వకారణమని తెలిపారు. ఇది 15.86 శాతం పెరుగుదలగా నమోదు అయిందన్నారు. గతంతో పోల్చితే రైతుల సంఖ్యలో కూడా భారీగా వృద్ధి జరిగిందని చెప్పారు. 2024లో 29 వేల 979మంది రైతులు ధాన్యాన్ని అమ్మగా, ఈ ఏడాది 32 వేల 86 మంది రైతులు ధాన్యం విక్రయించడంతో 7.02% వృద్ధి నమోదయిందని చెప్పారు. రైతులకు వరి ధాన్యం కొనుగోలు లో ఇబ్బందులు తలెత్తితే ఫిర్యాదులు చేయడానికి 9182958858 నంబర్ ను ఏర్పాటు చేశామన్నారు. అకాల వర్షాల కారణంగా తడిసిన వరి ధాన్యాన్ని మొత్తాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని కలెక్టర్ రైతులకు హామీ ఇచ్చారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు అదనంగా కూలీలను, ధాన్యాన్ని తరలించేందుకు లారీలను సమకూరుస్తామని అన్నారు. అధికారులంతా నిరంతరం కొనుగోలు కేంద్రాలలో ఉండి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. రైతులెవరు వరి ధాన్యం కొనుగోలుపై ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. ధాన్యం కొనుగోలుపై ఎటువంటి అవాస్తవ పుకార్లను నమ్మవద్దని కలెక్టర్ సూచించారు.



# బక్రీద్ పండుగ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్.

**నిర్మల్ జిల్లా ప్రతినిధి , మే28 ,( ప్రజాజ్యోతి ).** బక్రీద్ పండుగను శాంతియుతంగా, సమగ్రంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన బక్రీద్ పీస్ కమిటీ సమీక్షా సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాబోయే జూన్ నెలలో జరగనున్న బక్రీద్ పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని ఈద్గా ప్రదేశాల్లో పిచ్చి మొక్కలను తొలగించి, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. ప్రార్థనలకు వచ్చే ముస్లిం సోదరులకు టెంటులు, షామియానాలు, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు ఈద్గా ప్రదేశాల్లో విద్యుత్ సరఫరా పరిస్థితిని పర్యవేక్షించి, అవసరమైన చోట మరమ్మతులు చేపట్టి సరఫరా పునరుద్ధరించాలన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వార్తలు, పుకార్లు వ్యాపించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్హెచ్చరించారు. అన్ని మతపరమైన వేడుకలను అన్నదమ్ములమయిన భావంతో శాంతియుతంగా జరుపుకోవాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, బక్రీద్ పండుగ సందర్భంగా పోలీసు శాఖ తరపున జిల్లాలో పటిష్ట భద్రతా చర్యలు చేపడతామని తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పోలీస్ బలగాలు అప్రమత్తంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, పీస్ కమిటీ సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవం కార్యక్రమం శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా




**ఆదిలాబాద్ బ్యూరో మే 28, (ప్రజా జ్యోతి)** వన మహోత్సవం 2025 సీజన్ లో ప్లానింగ్ఇందిర సౌర గిరి జల వికాసం, పిఎం జన్ మన్ , డిఎ జెజి యు ఎల పై బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధి కారులతో జిల్లా కలెక్టర్ రాజర్షి షా అదనపు కలెక్టర్ శ్యామ లాదేవి, డి ఎఫ్ ఓ ప్రశాంత్ బాజీరావ్ పాటిల్ తో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వన మహో త్సవం కార్యక్రమాన్ని 2025 జూన్ మొదటి వారంలో ప్రచా ర రీతిలో సామూహిక చెట్ల పెం పకం చేపట్టాలని, కార్యక్రమం, ముఖ్యంగా పాఠశాలలు , కళా శాలలు, ఇతర సంస్థలు, ప్రజా ప్రతినిధులు, ఎన్ జి ఓ లు, పౌర సమాజ సంస్థలు మొ దలైన వారి భాగస్వామ్యంతో అందరూ ఇందులో పాల్గొనాల ని అన్నారు.జిల్లాలోని అన్ని మొక్కలు నాటే ప్రదేశాలను గుర్తించి, ఆ ప్రదేశాలు టిజిఎఫ్ ఎం ఐ ఎస్ వెబ్సైట్ లో జి యో–కోఆర్డినేట్ లతో నమోదు చేయాలని అన్నారు.మంచి మనుగడను నిర్ధారించడానికి నర్సరీలలో సరైన విభజన త ర్వాత, మంచి నాణ్యత గల మొలకలను నాటడానికి సిద్ధం గా ఉంచాలని , ఫలాలు కాసే జాతుల పెంపకంపై దృష్టి పెట్టా లన్నారు. జిల్లాల్లోని అన్ని అనువైన ఖాళీ స్థలాలలో మొ క్కలు నాటడానికి అన్ని ఏర్పా ట్లు చేయాలని, అవసరమైన చోట నీరు పట్టడం, కాపలా పెట్టడానికి సరైన ఏర్పాట్లు చే యలని, వ్యవసాయ అడవుల పెంపకాన్ని ,గట్ల దగ్గర మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించాలని, వ్యవసాయ అటవీ , నేల ఆరో గ్యం యొక్క ప్రయోజనాల గు రించి వ్యవసాయ విస్తరణ అధికారుల నుండి గ్రామస్తుల కు ప్రచారం. ఏడాది పొడవునా బండ్ ప్లాంటేషన్ ప్రోత్సహించా లని తెలిపారు.ముందుగా నా టిన తోటల నిర్వహణ, వన మహోత్సవాన్ని ప్రోత్సహించ డానికి మంచి తోటల పెంప కంతో ఫోటోను తీసుకోవాలని, జాతీయ వెదురు మిషన్ ను వెదురు పై వెదురు తోటల పెం పకాన్ని , ఎస్ సిటి, సిసిటి ఇతర ఎస్ ఎం సి నిర్మాణాలపై పొదలు మూలికల పెంపకం పర్యావరణ శాస్త్రానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంద న్నారు. మున్సిపల్ ఏరియాలో ప్రతి ఇంటికి 5 మొక్కలను అం దజేయాలని, వాల్టా నియమా న్ని పాటించాలన్నారు. ము న్సిపల్ ప్రాంతంలోని రోడ్లపై, ముఖ్యంగా రోడ్లపై ఉన్న దుకాణాలు/ఇళ్ల ముందు ఉన్న 3 ప్లాంట్లను నాటడానికి చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కా ర్యక్రమాన్ని విజయవంతం చే యడానికి జిల్లా స్థాయిలో ప్ర భావవంతమైన సమీక్ష, నిరం తర పర్యవేక్షణ చాలా అవస రం అని తదనుగుణంగా, అవ సరమైన చర్యలు తీసుకునేం దుకు అవకాశం ఉంటుంద న్నా రు.వన మహోత్సవ వేడుకల కాలంలో పూర్తయిన , పూర్తిగా సిద్ధంగా ఉన్న హరిత ఆస్తు లను గుర్తించి ప్రారంభోత్సవా నికి సిద్ధంగా ఉంచాలన్నారు. వనమహోత్సవం సమయంలో మొక్కలు నాటడం ద్వారా సా ధించిన విజయాన్ని టిజిఎఫ్ ఎం ఐ ఎస్ లో అప్లోడ్ చే యాలని, ఈ విషయంలో ఏవై నా సమస్యలకు సంబంధిత జిల్లా అటవీ అధికారులు స హాయ సహకారాలు అందిస్తా మని అన్నారు.ఈ సందర్భంగా జిల్లాకు కావలసిన మొక్కలను అందుబాటులో ఉంచాలని , ఆ యా శాఖలకు సంబంధించి మొక్కల లక్ష్యాలను సాధించా లని, అవసరమైన ఈత, ఖ ర్జూర, ఇప్పా, తదితర మొక్క లు నర్సరీల్లో కావలసిన మొ క్కలను అందుబాటులో ఉం చాలని డి ఆర్ డి ఓ ను ఆదే శించారు.అనంతరం ఇందిరా సౌర గిరి జల వికాసం, పిఎం జన్ మన్, జెజియుఎ ల పై సమీక్షించారు.ఈ సమావేశం లో ఆర్ డి ఓ వినోద్ కుమార్, ఆయా శాఖలకు సంబంధించి జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## భూభారతి పైలట్ ప్రాజెక్ట్ మండలంను సందర్శించిన కలెక్టర్

**ఆదిలాబాద్ బ్యూరో మే 28, (ప్రజా జ్యోతి)** భూ భారతి పైలెట్ ప్రాజెక్టు గా ఎంపికైన భోరజ్ మండలం ను బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా సందర్శించారు.ఈ సం దర్భంగా తహశీల్దార్ కార్యాల యంలో భూ భారతి లో దర ఖాస్తుల పై ఆరా తీశారు.ఈ సందర్భంగా వచ్చిన మొత్తం దరఖాస్తులు 1067 దరఖా స్తులను పరిశీలించడం జరి గిందనీ, భూ భారతి వచ్చిన 142 దరఖాస్తులు తిరస్క రిం చబడినవని, ఇందులో 494 దరఖాస్తులు అమోదించబ డినవని, 249 దరఖస్తులకు నోటిసు జరీ చెయ్యడం 2018. వ సంవత్సరం లో ఏటువంటి రుసుము కట్టకుండా 64 దర ఖాస్తు ఫాం ఆఫ్ కల్ట్ క్రింద వేసుకోవడం జరిగినదని తెలి పారు.ఈ దరఖాస్తులను క్షు ణ్ణంగా పరిశీలించడం జరిగిం దనీ, సంభందిత వారికి నోటి ద్వారా తెలియజేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలె క్టర్ శ్యామలాదేవి, ఆర్ డి ఓ వినోద్ కుమార్, తహసీల్దార్లు రాజేశ్వరి, నలంద ప్రియ, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బాలికల గురుకులాల్లో మిగిలిన సీట్లకు దరఖాస్తులు

### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త

**ఆదిలాబాద్ బ్యూరో మే 28, (ప్రజా జ్యోతి)** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గల 4 గిరిజన మినీ గురుకులా ల్లో 1వ తరగతిలో మిగిలిన సీట్లకు ప్రవేశాల కొరకై గిరిజన బాలికలు మాత్రమే దరఖాస్తు లు చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గు ప్తా ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా మండలకేంద్రానికి చెందినా వారే ఈ నెల 29 నుంచి జూన్ 6 వరకు మీకు సమీపంలోగల మినీ గురు కులం లో దరఖాస్తులు చేసు కోవాలి అని సూచించారు. ఖాళీల వివరాలు.(1). మినీ గురుకులం లోకారి(కే) లో 1వ తరగతిలో 30 సీట్లు,5వ తరగతిలో18 సీట్లు (2). మినీగురు కులం బేల(సదల్పూర్) లో 1వ తరగతిలో 30 సీట్లు, 5వ తర గతిలో 10 సీట్లు (3) మినీగురుకులం నేరడిగొండ(గుత్పాల) లో 1వ తరగతిలో 30 సీట్లు, 2వ తరగతిలో 4 సీట్లు, 5 వత రగతిలో 8సీట్లు (4). మినీగురుకులం మామడ లో 1వ తరగతిలో30 సీట్లు, 5వ తరగ తిలో 6 సీట్లు కలవని పేర్కొ న్నారు. ఆదిమ గిరిజన తెగల కు చెందిన కోలం, తోటి (పి. వి. టి.జి) విద్యార్థులకు మొదటి ప్రాముఖ్యత ఇవ్వబడునని, వీరి యొక్క ఎంపిక లక్కీడ్రా ద్వారా తేది 09.06.2025 రోజునఐ.టి.డి.ఏ.కార్యాలయం లో నిర్వహించబడునని తెలిపారు.పూర్తి వివరాల కోరకు రీజినల్ కోఆర్డినేటర్, గురుకులం, ఐటిడిఏ, ఉట్నూర్ నందు సంప్రదించాలని కోరా రు.



## గంజాయి మొక్కలు స్వాధీనం

**బోథ్, మే 28 (ప్రజా జ్యోతి)** సోనాల మండలం లోని పార్డి కె గ్రామం లోని కొందరి ఇంటి ఆవరణలో గంజాయి మొక్కలు పెంచుతున్నారన్న సమాచారంతో బుధవారం సిఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తనిఖీలు నిర్వహించి గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోలంకి గులాబ్ సింగ్ ఇంటి ఆవరణలో ఐదు మొక్కలు అలాగే రామ్ సింగ్ చౌహాన్ ఇంటి ఆవరణలో మరో మూడు గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గంజాయి మొక్కలు పెంచిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా గంజాయి సేవించిన, విక్రయించిన, గంజాయి పండించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

### ఉత్తమ బోధనను అలవర్చుకు ని బోధించాలి

### రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ బో చ్కర్ ఓం ప్రకాష్ అష్టావధాని

**ఆదిలాబాద్ బ్యూరో మే 28, (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ పాఠశాలలను బలోపే తం చేయాలని, ఉత్తమ బోధన ను అల వర్చుకొని బోధించాల ని రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ బోచ్కర్ ఓం ప్రకాష్ అస్థావధా ని అన్నారు.ఉపాధ్యాయులకు 5 రోజుల వృత్యంతర శిక్షణలో భాగంగా జరుగుతున్నటువంటి ఉన్నత స్థాయి తెలుగు ఉపాధ్యాయుల శిక్షణ ప్రభుత్వ ఉ న్నత పాఠశాల రిజర్వ్ పోలీస్ లైన్, ఆదిలాబాద్ కేంద్రాన్ని రా ష్ట్ర పరిశీలకులు డాక్టర్ బోచ్క ర్ ఓం ప్రకాష్ అష్టావధాని బు ధవారం మధ్యాహ్నం 2.30 గం టలకు సందర్శించి పరిశీలించా రు. పద్య వైభవాన్ని చాల చ క్కగా వివరించారు. పద్యం తె లుగు భాషకు ఉశ్వాస నిశ్వా సాల లాంటివి అని తెలిపారు. బోధన ప్రమాణాల మెరుగుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగప డుతుందని తెలిపారు. ఉపా ధ్యాయులు ఈ శిక్షణను చక్క గా నేర్చుకోవాలని తెలిపారు. నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో అమలు చేసి విద్యార్థు లను ఉన్నతులుగా తీర్చిదిద్ద డానికి కృషి చేయాలని తెలిపా రు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఉపాధ్యాయు లు తమ బోధనను మెరుగుప రచుకొని విద్యార్థులు చక్కగా అభ్యసించడానికి కృషి చేయా లని తెలిపారు. ఈ కార్యక్రమం లో కోర్సు కో ఆర్డినేటర్ ప్రధానో పాధ్యాయురాలు నీలాదేవి, అసిస్టెంట్ మానిటరింగ్ ఆఫీస ర్ శ్రీకాంత్ గౌడ్, జిల్లాస్థాయి విషయ నిపుణులు చిలుక పొచ్చన్న, టి. చరణ్ దాస్, మంద భూమేష్, ఎండి ఖలీ ముద్దీన్, కవి సామల రాజ్య వార్ధన్, కవి తొలి శెట్టి రాము లు, కవి చిందం ఆశన్న, వివిధ మండలాల నుంచి వచ్చిన తె లుగు పండితులు పాల్గొన్నా రు.



## బ్రిడ్జ్ కూల్చివేతపై విచారణ జరిపించాలి

### జిల్లా కలెక్టర్‌ను కలిసిన మాజీ మంత్రి జోగు రామన్న

**ఆదిలాబాద్ బ్యూరో మే 28, (ప్రజా జ్యోతి)** తర్ణం బ్రిడ్జి కూల్చివేత పై పూర్తి స్థాయి విచారణ జరిపించాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామ న్న డిమాండ్ చేశారు.లాండ్డే దత్తు మృతికి పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలని మా జీ మంత్రి జోగు రామన్న జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లాలో కురు స్తున్న వర్షాలతో తర్ణం బ్రిడ్జి వద్ద వాగు పొంగిపొర్లుతున్న సదరు కాంట్రాక్టు సిబ్బందితో పాటు ప్రభుత్వ యంత్రాంగం బ్రిడ్జి వద్ద ఎలాంటి హెచ్చరికలు జారీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి,లాండే దత్తు మృ తికి కారకులయ్యారని జోగు రామన్న అన్నారు. ఆయన కుటుంబానికి ప్రభుత్వం అండ గా నిలవాలని, 25 లక్షల ఆర్థిక సాయంతో పాటు ప్రభుత్వ ఉ ద్యోగం కల్పించాలని జిల్లా కలె క్టర్ రాజర్షి షా ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఇదివరకు కాలినడక ప్రయాణంతో ద్విచక్ర వాహనాలు నడిచేందుకు వీలు గా ఉన్న బ్రిడ్జీను కాంట్రాక్టర్ కూల్చి వేయడం సమంజసం కాదని తెలిపారు. బ్రిడ్జీ కూల్చి వేతపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవా లని జోగురామన్న కోరారు. జి ల్లా కలెక్టర్ రాజర్షి షా ఇందుకు సానుకూలంగా స్పందించి బా ధ్యులపై చర్యలు చేపడ తామ న్నారు. ఈ కార్యక్రమం లో నా యకులు యూనిస్ అక్బాని, ఇజ్జగిరి నారాయణ, మార్శెట్టి గోవర్ధన్, సాజితోద్దీన్, బట్టు సతీష్ పాల్గొన్నారు.



## గిరిజన నిరుద్యోగ యువతకు డ్రైవింగ్ శిక్షణ ధృవీకరణ పత్రాలు

### పంపిణీ చేసిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త

**ఆదిలాబాద్ బ్యూరో మే 28, (ప్రజా జ్యోతి)** సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఐటీడీఏ ఉట్నూర్, టీ జీ ఎస్ ఆర్టీసీ ఆదిలాబాద్ డిపో వారి ఆధ్వర్యంలో గిరిజన నిరుద్యోగ యువకులకు స్థానిక వైటీసీ యూత్ ట్రైనింగ్ సెంటర్ లో గత నెల 21.4. 2025 నుండి 22.05.2025 వరకు హెవీ బస్ డ్రైవింగ్ శిక్షణ ను వసతి తో కూడిన విధంగా ఉచితంగా అందజేశారు. మొత్తం 15 మం ది గిరిజన యువకులకు ఒక నెల రోజుల పాటు ఈ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసు కున్న నిరుద్యోగ యువకులకు బుధవారం ఐటిడిఏ ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి ఖుష్బూ గుప్త, స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ శిక్షణ పూర్తి అయిన గిరిజన అ భ్యర్థులకు ట్రైనింగ్ కంప్లీట్ అ యిన సర్టిఫికెట్ లు అందజేశా రు. ఈ కార్యక్రమంలో జాబ్ డి స్ట్రిక్ట్ మేనేజర్ నాగభూషణం ఐటిడిఏ, ఈజీ ఎం ఎం స్టాఫ్, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.



## వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన గజానంద్ నాయక్

**నార్నూర్ మే 28(ప్రజా జ్యోతి)** మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ శివాజీ పటేల్ కుమారుడు ఆదే సుభాష్ హీరా బాయి, మరియు %ట+ఖూ% రాష్ట్ర కార్యదర్శి, %ణ% ఆదే విశ్వనాథ్ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారిని సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ లి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సుఖ శాంతులతో నిండు నూరేళ్లు జీవించాలని కోరుకున్నారు. అయన వేంట లిబంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డీ నాయక్, యశ్వంత్ రావ్ చౌహన్, %ాఐీజ% డైరెక్టర్ కైలాష్ జాదవ్, గుంజ చిన్నయ, అవినాష్ ఆదే, దుర్గా సింగ్ తదితరులున్నారు.



## సనాతన హిందూ ధర్మంలో మహిళలను నారీ శక్తిగా పూజించారు

### యోగా నంద సరస్వతి

**ఆదిలాబాద్ బ్యూరో, మే 28 (ప్రజా జ్యోతి)** సనాతన హిందూ ధర్మంలో మ హిళలను నారీ శక్తిగా పూజిం చారని ఆదిలాబాద్ గోపాల కృష్ణ మఠాధిపతి యోగానంద సరస్వతి అన్నారు. అటువంటి చరిత్రను ప్రస్తుత తరం తెలుసు కోవడంతో పాటు భావి తరాల కు తెలియజేయాలన్నారు రా ణి అహిల్యా బాయి జయంతి ఉత్సవాలను పురస్కరించుకు ని ఆమె జీవిత చరిత్రపై ము ద్రించిన పుస్తకాలను బీజేపీ నా యకురాలు జ్యోతి రెడ్డి ఆధ్వ ర్యంలో ఆదిలాబాద్ లో పంపి ణీ చేశారు. రాణి అహిల్యా బా యి జీవిత చరిత్రను ప్రతి ఒక్క రు ఆదర్శంగా తీసుకోవాలన్నా రు. ఈ కార్యక్రమంలో నాయకు లు అనిత, ప్రఫుల్ వజే, తదిత రులు పాల్గొన్నారు.

# తర్ణం వాగులో యువకుడు గల్లంతు

### బైక్‌పై వెళ్తుండగా పోటెత్తిన వరద
### గాలిస్తున్న జాలర్లు.. లభించని ఆచూకీ
### వంతెన నిర్మాణంలో జాప్యం వల్లే ఈ ప్రమాదం
### మాజీ మంత్రి జోగు రామన్న ఫైర్





**ఆదిలాబాద్ బ్యూరో, మే 28,(ప్రజా జ్యోతి)** మహారాష్ట్ర నుండి నైరుతి రుతుపవనాలు తెలంగాణ రాష్ట్రం లో ప్రవేశించడం వల్ల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా జోరుగా వర్షాలు కు రుస్తున్నాయి. వాగులు వంక లు ఉప్పొంగి ప్రవహిస్తున్నా యి. ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన లాండే దత్తు (34) అనే యువకుడు తర్నం వాగు ఉధృ తికి గల్లంతయ్యాడు. మంగ ళ వారం సాయంత్రం మోటార్ బైక్ పై ఆదిలాబాద్ వచ్చి తిరు గు ప్రయాణంలో లక్ష్మీపూర్ వె ళ్తుండగా చంద్రాపూర్ వెళ్లే జా తీయ రహదారి తర్నం లోత ట్టు ప్రాంతం అయిన అప్రోచ్ రోడ్డు గుండా వెళ్తుండగా ఒక్క సారిగా వరద పోటెత్తింది. ఈ వరద ఉధృతికి దత్తు కొట్టు కుపోగా 1/2 కిలోమీటర్ దూ రంలో బుధవారం మధ్యాహ్నం మోటార్ బైక్ ఆచూకీ లభిం చింది. వరదలో కొట్టుకుపోయి న లాండే దత్తు ఆచూకీ ఇంకా లభించలేదు. జాలర్లు గాలిస్తూ నే ఉన్నారు.

**వంతెన పూర్తికాకపోవడంతో ప్రమాదాలు**

ఆదిలాబాద్ బోరజ్ నుండి చం ద్రపూర్ వరకు జాతీయ రహ దారి నిర్మాణ పనులు మంజూ రై ఏడాది కావస్తున్నా ఇంతవర కు వంతెన పూర్తి కాకపోవడం తో ప్రజలు ఇబ్బందులు పడు తున్నారని, తరుచూ ప్రమాదా లు జరుగుతున్నాయని మాజీ మంత్రి జోగు రామన్న అన్నా రు. ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా వంతెన పనులు త క్షణం పూర్తి చేయాలని కోరా రు. ప్రజలు ప్రమాదాలకు గుర వుతున్నా స్థానిక ఎమ్మెల్యే కూ డా ఏ మాత్రం పట్టించుకోక పో వడం శోచనీయమని అన్నారు. జిల్లా బిజెపి, కాంగ్రెస్ పార్టీ లో నాయకులు కమిషన్ ల ఒప్పం దం కుదుర్చు కున్నారా అని జో గు రామన్న ఆగ్రహం వ్యక్తం చే శారు. జిల్లాలో కాంగ్రెస్, బిజెపి లోపాయికారి ఒప్పందం తోనే జిల్లాకు తీవ్ర అన్యాయం జరు గుతుందని. లక్ష్మి పూర్ కు చెం దిన లాండ్దే దత్తు నీటి ప్రవా హంలో కొట్టకు పోయి మృతి చెందడం కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల నిర్లక్ష్యమేనని తక్షణం నష్టపరిహారం చెల్లించాలని జో గు రామన్న డిమాండ్ చేశారు. తర్ణం వంతెన నిర్మాణంలో జ రుగుతున్న తీవ్ర జాప్యంతో ప్రా ణాలు కోల్పోయే పరిస్థితి నెల కొందని, ఈ దుస్థితికి ప్రజా ప్రతి నిధులు, స్థానిక అధికార పార్టీ నేతల నిర్లక్ష్యపు ధోరణే కారణ మని, స్థానిక ఎమ్మెల్యే పాయ ల శంకర్, మంత్రి సీతక్క, జిల్లా కాంగ్రెస్ యంత్రాంగానికి అవ గాహన లేకపోవడంతోనే ప్రమా దాలు సంభ విస్తున్నాయని మాజీ మంత్రి, బీ.ఆర్.ఎస్ జి ల్లా అధ్యక్షులు జోగురామన్న మండిపడ్డారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధ వారం ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. గత ప్రభుత్వంలో 40 కోట్లతో ముందస్తు చర్యల ను చేపడుతూ రహదారి నిర్మా ణం చేపట్టడం జరిగిందన్నారు ఇటీవల కురుస్తున్న భారి వర్షా లకు తర్ణం లో లెవెల్ వంతెన పై నుండి వెళ్తున్న దత్తు అనే యువకుడు నీటి ప్రవాహంలో కొట్టుకుపోవడం బాధాకరమని ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగురామన్న అన్నారు. బాధి త కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొందని, ఈ పరిస్థితికి స్థాని క నేతలు, అధికారులు, కాంట్రా క్టర్ నిర్లక్ష్యమే కారణమని అ న్నారు. వర్షాలు కురిసే ముందు వంతెనను ఎందుకు కూల్చివే శారని ప్రశ్నించారు. నాలుగు న్నర కోట్లతో నిర్మించిన లో లెవె ల్ వంతెన గుండా కనీస రక్షణ చర్యలు చేపట్టలేదని మండి ప డ్డారు. భారి వర్షాలతో నీటి ప్ర వాహం ఉందని తెలిసిన ప్పటి కీ అప్రమత్తంగా వ్యవహరించక పోవడం దారుణమని అన్నా రు. మృతుడి కుటుంబానికి 25 లక్షల నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని, ఘటనకు స్థాని క ఎమ్మెల్యే, కాంట్రాక్టర్ బాధ్య త వహించాలని పేర్కొన్నారు. తరణం వంతెన కుంగిన సమ యంలో నానా రభస చేసిన కాంగ్రెస్ బిజెపి నేతలు ప్రస్తు తం ప్రాణాలు పోతున్న పట్టిం చుకోవడం లేదని మండిపడ్డా రు. బ్రిడ్జ్ కూల్చివేత విషయం లో కాంగ్రెస్ బిజెపి లోకాపారు ఒప్పందం మరోసారి బయట పడిందనిఅన్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందిం చి లో అప్రమత్తం కావాల్సిన అవసరముందని అన్నారు. ఈ కార్యక్రమంలో రౌతు మనోహ ర్, మారిశెట్టి గోవర్ధన్, అడప తిరుపతి, బట్టు సతీష్, సంతో ష్, కల్చుప్ రెడ్డి, మౌర్య సురేంద ర్, మహేష్, తదితరులు పా ల్గొన్నారు.

# భారీ వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### అత్యవసర పరిస్థితుల్లో 18004251939 కంట్రోల్ నెంబర్ కు కాల్ చేయండి : జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో మే 28, (ప్రజా జ్యోతి)** జిల్లాలో భారీ వర్షాలు కురుస్తు న్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తం గా ఉండాలని, భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అత్య వసర పరిస్థితు ల్లో 1800425 1939కంట్రోల్ నెంబర్ కు కాల్ చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. లో తట్టు ప్రాంతాల ప్రజలు అ ప్రమత్తంగా ఉండాలని భారీ నుండి అతి భారీ వర్షాల కురు స్తున్నందున ఏ విధమైన ఆస్తి నష్టం కలగకుండా అధికారులు హెడ్ క్వార్టర్ లోనే ఉండి పర్య వే క్షించాలని తెలిపారు. వర్షాల కారణంగా ముంపునకు గుర య్యే అవకాశం ఉన్న ప్రాంతా ల్లో ప్రజలను అప్రమత్తం చే యాలని, తగిన జాగ్రత్తలు తీ సుకోవాలని అధికారులను ఆ దేశించారు. వర్షాల వలన వర దలు, వంకలు ఉప్పొంగిపోతే రోడ్లు, వంతెనలు దాటేటప్పు డు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. నాలాలో పేరుకు పో యిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి డ్రైనేజీ నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాల న్నారు. శిథిలావస్థకు చేరిన పా త ఇళ్లు వర్షాలకు నాని కూ లి పోయే అవకాశం ఉన్నందున అక్కడ నివసించే వారిని ఖాళీ చేయించాలని, ఐరన్ విద్యుత్ స్తంభాలు, విద్యుత్ లైన్లు ట్రా న్స్‌ఫార్మర్ల వల్ల జరిగే ప్రమాదా ల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని , రోడ్లపై ప్రమాద కరంగా ఏర్పడిన గుంతలను పూడ్చాలని,మున్సిపల్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఆపదమిత్ర శిక్షణ పొందిన వాలంటీర్లను వినియోగించుకోవాలని, సీజ నల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉండడంతో అన్ని ప్రభుత్వ ఆ సుపత్రుల్లో సిబ్బంది అందుబా టులో ఉండాలని, అవసరమై న మందులు సిద్ధంగా ఉంచుకో వాలన్నారు. గ్రామాల్లో పారిశు ధ్యం మెరుగుపరచాలని , అ త్యవసర పరిస్థితుల్లో 18004 251939కంట్రోల్ నెంబర్ కు కాల్ చేయాలని ప్రజలను జి ల్లా కలెక్టర్ కోరారు.



# ఖానాపూర్‌కు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ 200 కోట్లతో స్కూల్ మంజూరు

### ఎమ్మెల్యే వెడుమ బొజ్జు పటేల్

**ఖానాపూర్ మే 28 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 20 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మంజూరు కాగా అందులో ఒకటి ఖానాపూర్ నియోజకవర్గానికి స్కూల్ ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ తెలిపారు. 200 కోట్ల వ్యయంతో నిర్మించబోయే స్కూల్ విద్యార్థులకు ఉపయోగపడే అన్ని రకాల సౌకర్యాలు సదుపాయాలు ఉంటాయని వివరించారు ఖానాపూర్ నియోజకవర్గం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకు ఖానాపూర్ ఎమ్మెల్యే వేడుమ బొజ్జు పటేల్ నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

**నియోజకవర్గ వ్యాప్తంగా సంబరాలు**

ఖానాపూర్ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయించినందుకు నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున బుధవారం విజయోత్సవాలు జరిపారు. ఖానాపూర్ మండలం లో తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర మండల పట్టణ పార్టీ అధ్యక్షులు దొనకని దయాకర్ నిమ్మల రమేష్ తో పాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజూరా సత్యం తదితరులు పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీతక్క ఎమ్మెల్యే బొజ్జుపటేల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు నియోజకవర్గం లోని అన్ని మండలు కడం దస్తురాబాద్ పెంబి జన్నారం ఉట్నూర్ ఇంద్రవెల్లి కేంద్రాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క ఎమ్మెల్యే వేడం బొజ్జు పటేల్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి మిఠాయిలు పంచారు.